This question paper consists of **32** questions and **8** printed pages.

Roll No. | | | | | | | | | | | | |

# TELUGU

## (తెలుగు)

## (205)

**Code No.** **50/S/A/T**

**SET** **A**

Day and Date of Examination ..........................................................................

Signature of Invigilators 1. ..........................................

2. ..........................................

---

**సూచనలు :**

1. అభ్యర్థి తన రోల్ నంబరు ప్రశ్నాపత్రంలోని తొలి పుటపై వేయాలి.

2. ప్రశ్నాపత్రంలోని మొత్తం పుటల సంఖ్య, ప్రశ్నపత్రం తొలిపుట పై భాగంలోని పుటల సంఖ్యతో సరిపోయిందో లేదో సరిచూచుకోవాలి. ప్రశ్నలు వరుస క్రమంలో ఉన్నది, లేనిది కూడ సరిచూచు కోవాలి.

3. సంక్షిప్త **(ఆబ్జెక్టివ్)** ప్రశ్నలలో ప్రతి ప్రశ్నకు **A, B, C, D** అనే **నాలుగు** జవాబులున్నాయి. సరైన సమాధానం గుర్తించి, మీకిచ్చిన సమాధాన పత్రంలో రాయాలి.

4. సంక్షిప్త **(ఆబ్జెక్టివ్)** ప్రశ్నలకు వేరుగా సమయాన్ని కేటాయించలేదు. అన్ని ప్రశ్నలకు నిర్ణీత గడువు లోపల జవాబులు రాయాలి.

5. సమాధానాల పుస్తకంలో ఎటువంటి గుర్తులు, సంజ్ఞలు, రోలు నంబరు వేయరాదు. దీన్ని అతిక్రమించిన వాళ్లు అనర్హులుగా గుర్తింపబడతారు.

6. ప్రశ్నపత్రం యొక్క కోడ్ నెం. **50/S/A/T, Set A** సమాధాన పత్రం మీద రాయాలి.

# TELUGU
# (తెలుగు)
## (205)

సమయం : **3** గంటలు] [గరిష్ఠ మార్కులు : **100**

గమనిక : (1) అన్ని ప్రశ్నలకు జవాబులు రాయండి.

(2) ప్రతి ప్రశ్నకు మార్కులు సూచింపబడ్డాయి.

(3) నిర్దేశిత సమయంలోనే జవాబులు రాయాలి.

బహుళైచ్ఛిక ప్రశ్నలు. వీటి సమాధానాలు మీ జవాబు పత్రంలో రాయండి. **10 × 1 = 10** మా

1. 'జన్మభూమి' అనే గేయం ఏ గ్రంథం లోనిది ?

    (A) ముత్యాలసరాలు (B) ఆంధ్రావళి

    (C) లలిత (D) ఇవేవీ కావు

2. 'రఘుపతి రాఘవ' అనే గీతం ఎవరికి ఇష్టమైనది ?

    (A) నెహ్రూ (B) మీరాబాయి

    (C) గాంధీజీ (D) కందుకూరి

3. ఆస్తికులు, నాస్తికులు గాంధీజీకి పట్టినది _______

    (A) పొగడ్త (B) గొడుగు

    (C) దివిటీలు (D) అంజలి

4. స్వభాష పాఠం ఏ గ్రంథం లోనిది ?

    (A) సాక్షి వ్యాసాలు (B) ఎడిసన్

    (C) కన్యాశుల్కం (D) ఇవేవీ కావు

5. మలిన పదార్థాలను ఇముడ్చుకొనే శక్తి కల్గినది _____

(A) అడవి (B) నీరు

(C) ప్రకృతి (D) లోకం

6. ఆంధ్ర మహిళా సభ స్థాపకులు ఎవరు ?

(A) కస్తూరిబాయి (B) కమలా నెహ్రూ

(C) రుద్రాంబ (D) దుర్గాబాయి

7. తుల్య భాగ అనేది ఒక _______

(A) నది (B) రాక్షసుడు

(C) సముద్రం (D) కొలను

8. అభియోగం అంటే అర్థం ఏమిటి ?

(A) నేరం (B) నేరారోపణ

(C) విచారణ (D) శిక్షించడం

9. "జీవనంబు క్షణ భంగురంబు" అన్నది ఎవరు ?

(A) కొక్కెర (B) మీనం

(C) ఎండ్రి (D) ఖగము

10. భిన్నత్వంలో ఏకత్వం చాటేవి ఏవి ?

(A) గృహాలు (B) మతాలు

(C) ఆచారాలు (D) పండుగలు

11. గిరిజనుల జీవన విధానాలు తెలపండి. **5 మా.**

**లేదా**

సమాచార రంగంలో పత్రికల పాత్ర తెలపండి.

12. మాతృభాషపై మమకారం ఎలా కలిగి ఉంటావు ? **5 మా.**

**లేదా**

గరుడుని మాతృ భక్తిని వివరించండి.

13. శిల్పకళ గురించి రాయండి. **4 మా.**

**లేదా**

క్రీడల ఆవశ్యకతను వివరించండి.

14. దాశరథి చెప్పిన ఆంధ్రోదయం ఏమిటి ? **4 మా.**

**లేదా**

కొంగ దుర్బుద్ధిని వివరించండి.

15. తాళ్లపాక తిమ్మక్క గురించి రాయండి. **4 మా.**

**లేదా**

ప్రజాస్వామ్యంలో ఎన్నికల పాత్ర తెలపండి.

16. కింది వాటిల్లో **ఆరింటికి** జవాబులు రాయండి. **$6 \times 3 = 18$ మా.**

(అ) వేమన గురించి రాయండి

(ఆ) బాపూజీలో మీకు నచ్చిన అంశాలు

(ఇ) పార్వతిని అలంకరించిన విధం

(ఈ) ప్రహ్లాదుడి విద్యాభ్యాసం

(ఉ) విజయనగర రాజుల పాలన విధానాలు

(ఊ) పర్యావరణ పరిరక్షణ

(ఎ) పానుగంటి రచనలు

(ఏ) దుర్గాబాయి వ్యక్తిత్వం

(ఐ) శాస్త్రదృష్టి అవసరం

(ఒ) భిన్నత్వంలో ఏకత్వం అంటే ఏమిటి ?

17. కింది పద్యాల్లో ఒక దానికి ప్రతిపదార్థం, తాత్పర్యం రాయండి. **5 మా.**

(A) నాలో ఆంధ్ర సరస్వతీ పద సువర్ణ స్వచ్ఛ మంజీర నా
దాలన్ నింపి కవిత్వ భూరుహ సుమాంతర్ బంభరీ గీతికా
జాలమ్మున్ బలికించి మించి తెలుగుం జండాలు దిగ్భిత్తికా
గ్రాలన్ గ్రాలగ ఇల్లు చేరినది ఆంధ్రశ్రీ మహాలక్ష్మి యై

**లేదా**

(B) తనయుడుగాడు శాత్రవుడు దానవ భర్తకు వీ(డు దైత్య చం
దన వనమందు( గంటక యుత క్షితిజాతము భంగి(బుట్టినా (
డనవరతంబు రాక్షస కులాంతకు( బ్రస్తుతి సేయుచుండ దం
డనమున( గాని శిక్షలకు డాయడు పట్టుడు కొట్టు(డుద్ధతిన్

18. పార్వతీశం పాత్ర గురించి రాయండి. **5 మా.**

**లేదా**

పార్వతీశం కొలంబోలో అనుభవాలు రాయండి.

19. చెన్న పట్నంలో పార్వతీశం. **4 మా.**

**లేదా**

పారిస్‌లో రైలు ఎక్కడాన్ని అడ్డుకున్న సంఘటన.

20. కింది వాటిల్లో రెండింటికి జవాబులు రాయండి. **$2 \times 3 = 6$ మా.**

(అ) మద్రాసు వెళ్లే రైలులో పార్వతీశం పాట్లు.

(ఆ) నిడదవోలులో పార్వతీశం అనుభవాలు.

(ఇ) టోపీ ధరించిన పార్వతీశం హేళనకు గురికావడం.

21. కింది వాటిల్లో ఒక దానికి **10** వాక్యాల్లో జవాబు రాయండి. **3 మా.**

(అ) ఎన్నికలు - ఓటు హక్కు గురించి.

(ఆ) గ్రామీణాభివృద్ధి కోరుతూ అధికారికి జాబు.

(ఇ) విద్యార్థులు - దేశసేవ గురించి మిత్రుడికి లేఖ.

22. కింది పద్యానికి భావం రాయండి. **3 మా.**

తల్లి దండ్రి మీద దయలేని పుత్రుండు
పుట్టనేమి వాడు గిట్టనేమి
పుట్టలోని చెదలు పుట్టదా గిట్టదా
విశ్వదాభిరామ వినురవేమ !

లేదా

క్రింది గద్యం చదివి దాని కింద ఉన్న ప్రశ్నలకు జవాబులు రాయండి.

ఒకరోజు రంతి దేవుడికి ఆహారం దొరికింది. అప్పుడే వచ్చిన అతిథికి అతడు ఆ ఆహారం అర్పించాడు. రంతి దేవుడు నీళ్లు తాగబోగా మరో వ్యక్తి వచ్చి తన దాహం తీర్చమన్నాడు. ఆ నీటిని కూడా ఆయన దానం చేశాడు. ఇలాంటి దానగుణ వంతుడ్ని దేవతలు కీర్తించి శాశ్వత స్థితినందించారు.

ప్రశ్నలు :

(1) రంతి దేవుడు ఎటువంటి వాడు ?

(2) రంతి దేవుడు వ్యక్తి దాహం ఎలా తీర్చాడు ?

(3) దానగుణ శీలుడిని ఎవరు పొగిడారు ?

23. (A) కింది రెండు పలుకు బళ్లకు అర్థాలు రాసి, సొంత వాక్యాల్లో ప్రయోగించండి. **4 మా.**

(అ) మేలుకొలుపు (ఆ) పండ్లునూరు

(ఇ) స్వస్తిచెప్పు (ఈ) బుద్ధిచెప్పు

లేదా

(B) కింది వాటిల్లో రెండింటిని వివరించి, ఉదాహరణలు తెలపండి.

(అ) మహతీవాచకం (ఆ) ఊష్మాలు

(ఇ) ఛేదర్థకం (ఈ) సమాపక క్రియ

24. యమకం లేక రూపకాలంకారాన్ని వివరించండి. **2 మా.**

25. ఆటవెలది పద్య లక్షణాలు రాయండి. **3 మా.**

లేదా

"ఒకచో నేలను బవ్వళించు, నొకచో నొప్పారు పూసెజ్జపై" - దీనిలోని గణాలు గుర్తించి, ఇది ఏ పద్యపాదమో, యతి, ప్రాసలు గుర్తించండి.

26. కింది వాటిల్లో **రెండింటికి** విగ్రహ వాక్యాలు, సమాసాల పేర్లు తెలపండి. **2 మా.**

(అ) ముడిపదార్థం (ఆ) స్వర్గలోకం

(ఇ) దానవశ్రేణి (ఈ) ముజ్జగాలు

27. కింది వాటిల్లో **రెండింటికి** సంధి విశేషాలు రాయండి. **2 మా.**

(అ) వాఙ్మయం (ఆ) స్వార్థం

(ఇ) ప్రత్యక్షం (ఈ) మీకేమి

లేదా

"మొల్ల గొప్ప కవయిత్రి. ఆమె రామాయణం రాసింది".

ఈ వాక్యంలోని భాషాభాగాలు గుర్తించండి.

28. కింది వాటిల్లో **ఒక** దానికి వ్యుత్పత్తి, అర్థం రాయండి. **1 మా.**

(అ) సుపర్ణుడు (ఆ) పక్షి

(ఇ) అక్షరం (ఈ) క్షితిజం

29. కింది పదాలకు ప్రకృతి వికృతులు రాయండి. **2 మా.**

(అ) అప్సర (ఆ) ప్రతిన

(ఇ) కుమారుడు (ఈ) పర్యాయము

30. (A) కింది వాటిల్లో రెండింటికి నానార్థాలు రాయండి. **2 మా.**

(అ) పర్ణం (ఆ) స్నేహం

(ఇ) దండము (ఈ) గుణము

లేదా

(B) కింది వాటిల్లో రెండింటికి పర్యాయ పదాలు రాయండి.

(అ) సుమం (ఆ) హస్తి

(ఇ) మయూరం (ఈ) ఈప్సితం

31. మీ పాఠ్యాంశాల ఆధారంగా కింది ఖాళీలు పూరించండి. **3 మా.**

(అ) మనం రాసేది భాషకు ______ రూపం.

(ఆ) నిద్దుర లెండు ______ జనులారా సుప్రభాతం బిదే.

(ఇ) తిమ్మక్క రచన _______.

32. కింది పదాలను నిఘంటు క్రమంలో అమర్చి అర్థాలు రాయండి. **3 మా.**

(అ) వెత (ఆ) నీతి

(ఇ) ఆలోన (ఈ) ఎడారి

(ఉ) హనుమ (ఊ) సువర్ణం